# కొనసాగుతున్న టమాటా మోత



➢ రూ.250కు చేరుకునే అవకాశం

హైదరాబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త: టమాటా ధరలు ఆల్ టైమ్ రికార్డు స్థాయికి చేరుకుంటు న్నాయి. గతంలో టమాటా ధరలు కిలో రూ.200కి చేరగా, వారం రోజుల తర్వాత పరిస్థితులు చక్కబడి రూ.140కి లభించింది. అయితే ఇటీవల కురిసిన భారీ వర్షాలతో ధరలు మళ్లీ పెరుగుతున్నాయి. వారం ముగిసేలోపు టమాటా ధరలు రూ.200 లకు చేరడంతో కొనుగోలుదారులకు ఎలాంటి ప్రయోజనం ఉండ దు. మరో వారం రోజుల్లో రూ.250కి చేరే అవకాశం ఉందని వ్యాపారులు చెబుతున్నారు. నగరానికి ఎపితోపాటు మహారాష్ట్ర నుంచి టమో టాలు వస్తుంటాయి. అక్కడ భారీవర్షాలకు పంట దెబ్బతినడంతో ఉత్పత్తి తగ్గిపోయి పంజాబ్ నుంచి దిగుమతి చేసుకుంటున్నా రు. ఇతర రాష్ట్రాల నుంచి తీసుకురావడం వల్ల రవాణా ఖర్చులు కూడా భార మవుతు న్నాయి. దీంతో వినియోగదారులకు ఎక్కువ ధరకు విక్రయించాల్సి వస్తుం దని వ్యాపారులు చెబుతున్నారు. ధరలు ఎక్కువగా ఉండడంతో హైదరాబాద్ వాసులు కొనుగోలు చేయడం లేదని, ఇతర కూరగాయలను మాత్రమే కొనుగోలు చేస్తున్నారని వ్యాపారులు పేర్కొంటున్నారు. టమాట ధరలు విపరీతంగా పెరగడంతో చాలా మంది ఇంట్లో టమాట వాడటం మానేశారు. ఇకపై రెస్టారెంట్లల్లో కూడా టమోటాలు ఉపయోగించడం లేదు. అమ్మకాలు తగ్గిపోవడంతో నష్ట పోతున్నామని మరోవైపు వ్యాపారులు చెబు తున్నారు. కొంతమంది టమాటా పూర్తిగా కొనడం మానేశారు. టమాటా ధరల నియంత్రణకు తెలంగాణ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ధరల పెంపుపై మార్కెటింగ్ శాఖ దృష్టి సారించడం లేదు. ఇది కూడా ధరల పెరుగుదలకు కారణమనే విమర్శలు వినిపిస్తున్నాయి. కాగా, చికెన్ ధరలతో టమాటా పోటీ పడుతోంది. చికెన్ కంటే టమాటా ఎక్కువ ధరకు విక్రయిస్తున్నారు.

## బయోడైవర్సిటీ ఫ్లై ఓవర్ ప్రమాదంలో గాయపడిన యువకుడు మృతి



మృతిచెందిన మచ్చగిరి (ఫైల్‌ఫోటో)

గచ్చిబౌలి, ఆగస్టు 2 ప్రభాతవార్త : బయోడైవర్సిటీ ఫ్లైఓవర్ మీద జరిగిన ప్రమాదంలో గాయపడిన మరో యువకుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. ప్రమాదం జరిగిన స్థలంలోనే ద్విచక్రవాహనం నడుపుతున్న యువకుడు మ ృతిచెందగా, వెనుక కూర్చున్న యువకుడు తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో పది రోజుల పాటు మ ృత్యువుతో పోరాడి బుధవారం మృతిచెందాడు. రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం తేర్యాల గ్రామానికి చెందిన పంజాల మచ్చగిరి గౌడ్(24), మెదక్ జిల్లా కుకునూర్‌పల్లి మండలం మునుగోలు గ్రామానికి చెందిన బండి మధు(26)లు నగరానికి వచ్చి రాయదుర్గం పరిధిలోని మధురానగర్‌లో నివాసం ఉంటూ గచ్చిబౌలిలోని తెలంగాణ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్(టిమ్స్) ఆసుపత్రిలో ఎంఆర్ఐ టెక్నీషియన్లుగా పనిచేస్తున్నారు. జూలై 23వ తేదీన రాత్రి 10.45గంటల ప్రాంతంలో వీరు తమ ద్విచక్రవాహనం (టిఎస్36 కె5128) యమహా ఎంటి15 మీద మధురానగర్ నుంచి మాదాపూర్ వైపు బయలుదేరారు. మార్గమద్యలో బయోడైవర్‌సిటీ లెవెల్ 2 ఫ్లైఓవర్ మీద ప్రయాణిస్తున్న వీరి వాహనం అదుపుతప్పి ఫ్లైఓవర్ రెయిలింగ్‌ను ఢీకొట్టారు. దీంతో వాహనం కిందపడిపోగా, ఇరువురు లెవెల్ 2ఫ్లైఓవర్ మీద నుంచి లెవెల్ 1 ఫ్లైఓవర్ మీద పడిపోయారు. ఈ ప్రమాదంలో వాహనం పడుతున్న బండి మధు అక్కడికక్కడే మృతిచెందగా, వెనుక కూర్చున్న మచ్చగిరికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు మచ్చగిరిని వెంటనే గచ్చిబౌలి కిమ్స్ ఆసుపత్రికి తరలించగా, రెండు రోజుల అనంతరం మెరుగైన చికిత్స కోసం నిమ్స్ ఆసుపత్రికి కుటుంబ సభ్యులు తరలించారు. కాగా పది రోజుల పాటు మ ృత్యువుతో పోరాడిన మచ్చగిరి చికిత్స పొందుతూ బుధవారం మ ృతిచెందాడు. సమాచారం అందుకున్న రాయదుర్గం పోలీసులు మచ్చగిరి మ ృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరించి కేసు దర్యాప్తు చేపట్టారు.

## జీవో నెంబరు 46 ద్వారానే కానిస్టేబుల్ ఉద్యోగాలను భర్తీ చేయాలి




అంబేద్కర్ విగ్రహం ఎదుట ప్రదర్శన చేస్తున్న పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులు

సైఫాబాద్, ఆగస్టు 2 ప్రభాతవార్త: జివో నెంబరు 46 ద్వారానే టిఎస్ఎస్‌వి కానిస్టేబుల్ ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ ట్యాంక్‌బండ్ వద్దగల డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద ఆనేక మంది కానిస్టేబుల్ అభ్యర్థులు బుధవారం ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ ఉద్యోగ అభ్యర్థులు డి.దిలీప్‌కుమార్, భాను, బాలకృష్ణ, రాహుల్, సోను తదితరులు మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ, మహబూబ్‌నగర్, ఖమ్మం జిల్లాలకు చెందిన కొంత మంది కానిస్టేబుల్ అభ్యర్థులు జివో నెంబరు 46ను వ్యతిరే కించడం దురదృష్టకరమన్నారు. ఈ జివో వల్ల తమకు తీవ్రంగా నష్టం జరు గుతుందని వెంటనే జివోను రద్దు చేయాలని కొన్ని రోజులుగా దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. జివో నెంబరు 46 ప్రకారం టిఎస్ఎస్‌పి ద్వారానే కానిస్టేబుల్ పోస్టులను భర్తీ చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొంత మంది అభ్యర్థుల వత్తిడికి ప్రభుత్వం తలవొగ్గి జివో నెంబరు 46ను రద్దు చేస్తే సహించేది లేదని రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని వారు హెచ్చరించారు. అనంతరం వారు అంబేద్కర్ విగ్రహానికి వినతి ప త్రాన్ని సమర్పించారు.

## గుండెపోటుతో తార్నాక డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మృతి

తార్నాక, ఆగస్టు 2 ప్రభాతవార్త: తార్నాక డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,సీనియర్ నాయకులు చిన్న(48) గుండెపోటుతో గాంధీ హాస్పిటల్లో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. ఆయన మరణ వార్తను తెలుసుకున్న మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్, జిల్లా అధ్యక్షులు అనిల్‌కుమార్ యాదవ్, నాయకులు నోముల ప్రకాష్ గౌడ్, నేతికార్ సురేష్‌లాల్, రాంలాల్ లాలాపేట్‌లోని చిన్న నివాసానికి చేరుకున్నారు. ఆయన పార్థివదేహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. చిన్న మరణం పార్టీకి తీరనిలోటన్నారు. సీనియర్ నాయకులు జగ్గు, కిషోర్ యాదవ్, సుధాకర్(సుధ), రవి,బ్రహ్మాజీతో పాటు వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు చిన్న పార్థివ దేహానికి నివాళులర్పించారు.

హైదరాబాద్ వార్త

# వస్త్ర దుకాణంలో భారీ అగ్ని ప్రమాదం

## షార్ట్ సర్క్యూటే కారణమా..?



హబ్సిగూడలోని అన్‌లిమిటెడ్ వస్త్ర దుకాణంలో మంటలు ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

ఉప్పల్, ఆగస్టు 2 ప్రభాతవార్త : నగరంలో మరో వాణిజ్య భవనంలో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. హబ్సిగూడ ప్రధాన రహదారిలోని ఒక వస్త్ర దుకాణం రెండో అంతస్థులో మంటలు చెలరేగి భవనం పూర్తిగా కాలిపోయింది. వివరాలు ఇలా ఉన్నాయి. హబ్సిగూడ ప్రధాన రహదారిలోని సల్ల రాంరెడ్డి షాపింగ్ కాంప్లెక్స్‌లో ఒక వస్త్ర దుకాణం, రెస్టారెంట్, కింద దుకాణాలు ఉన్నాయి. అయితే బుధవారం ఉదయం వస్త్ర దుకాణం ఉన్న రెండో అంతస్థు నుంచి మంటలు చెలరేగడంతో స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి పది ఫైర్ ఇంజన్లతో మంటలు అదుపు చేశారు. ముందు జాగ్రత్తగా పక్కనే ఉన్న పెట్రోల్ బంక్, ఇతర దుకాణాలను పోలీస్ అధికారులు మూసి వేయించారు. ఉదయం 6 గంటలకు మంటలు చెలరేగగా, మధ్యా హ్నం వరకు మంటలు అదుపులోకి రాలేదు. రెండు, మూడో అంతస్థులు పూర్తిగా కాలిపోయాయి. అగ్ని ప్రమాదం జరిగిన దుకాణాల అద్దాలను జిహెచ్‌ఎంసి అధికారులు తొలగించారు. మంటలు అదుపులోకి వచ్చినా సాయంత్రం వరకు దట్టమైన పొగలు రావడంతో స్థానికులు ఆందోళన చెందారు. ప్రధాన రహదారిపై ప్రమాదం జరుగడంతో ఉప్పల్, హబ్సిగూడ రహదారిలో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఎంతఆస్తి నష్టం జరిగిందనే విషయంపై విచారణ చేస్తున్నామని అధికారులు తెలిపారు. అగ్ని ప్రమా దంపై స్థానికులు భిన్న కోణాలు వ్యక్తం చేస్తున్నారు.

**షార్ట్‌సర్క్యూటే కారణమా?..**

హబ్సిగూడ ప్రధాన రహదారిలోని సల్ల రాంరెడ్డి షాపింగ్ కాంప్లెక్స్‌లో అగ్ని ప్రమాదాలు జరగడం ఇది రెండో సారి. కొద్ది సంవత్సరాల క్రితం భవనం కింది అంతస్థుల్లో మంటలు చెలరేగి దుకాణాలకు నిప్పంటుకుంది. దీంతో అప్పట్లోనే భవనంలో ఉన్న కొన్ని దుకాణాలు కాలిపోయాయి. తిరిగి ఇదే భవనానికి తాత్కాలికంగా మరమ్మతులు చేపట్టి తిరిగి వస్త్ర దుకాణం, రెస్టా రెంట్‌కు అద్దెకు ఇచ్చారు. బుధవారం అగ్ని ప్రమా దం జరిగిన భవనాన్ని జిహెచ్‌ఎంసి అధికారులు సందర్శించారు. డిసి శ్రీనివాసు, ఎసిపి వెంకటరమణ, టిపిఎస్ సురేష్, ఇతర సిబ్బంది భవనాన్ని సందర్శించారు. భవనానికి గతంలోనే అనుమతులు ఇచ్చారని, తిరిగి మరోసారి తనిఖీ చేస్తామని తెలిపారు. ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, స్థానిక కార్పొరేటర్ కక్కిరేణి చేతన, ఉస్మానియా యూనివర్సిటీ ఎస్ఐ భార్గవి, అగ్ని ప్రమాదశాఖ ఉన్నతాధికారులు సంఘటనా స్థలాన్ని సందర్శించారు. తార్నాక, మల్లాపూర్‌కు చెందిన ఫైర్ ఇంజన్ల సహాయంతో మంటలు అదుపు చేశారు.

### అత్తాపూర్‌లోని బట్టల దుకాణంలో అగ్ని ప్రమాదం

మైలార్‌దేవ్‌పల్లి.. బట్టల దుకాణంలో అగ్ని ప్రమాదం జరిగిన సంఘటన బుధవారం అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.పోలీసుల కథనం ప్రకారం.. హాసన్‌నగర ప్రాంతానికి చెందిన ఇబ్రహింకు హాసన్‌నగర్‌లో పాత వస్త్రాలు విక్రయించే షాపు ఉంది.దుకాణం మీద చిన్న గోదాం ఉంది.గోదాంలో పాత బట్టలు ఉన్నాయి. బుధవారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా గోదాంలో ఉన్న వస్త్రాలు కాలి పోయాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని అగ్నిమాపక కేంద్రాన్ని రప్పించి మంటలను ఆర్పివేశారు.ఈ కేసును అత్తాపూర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## అడిక్‌మెట్ నుంచి విద్యానగర్ మీదుగా రోడ్డు నిర్మాణానికి కృషి

డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్



వివరాలను తెలుసుకుంటున్న డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్, వైస్ చాన్స్‌లర్ ప్రొ.రవీందర్ యాదవ్

తార్నాక, ఆగస్టు 2 ప్రభాతవార్త: ఉస్మానియా విశ్వవిద్యాలయం అభివృద్ధికి కృషి చేస్తానని డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్ పేర్కొన్నారు. అడిక్‌మెట్ నుంచి విద్యానగర్ మీదుగా దాదాపు 1.20 కిలోమీటర్ల దురాన్ని కలుపుతూ సుమారు రూ.16 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న అప్రోచ్ రోడ్డును, ఆర్ట్స్ కాలేజ్ రైల్వే స్టేషన్ నుంచి డిస్టెన్స్ ఎడ్యూకేషన్ సెంటర్ వరకు మరో లింక్ రోడ్డును ఓ.యూ అధికారులు ప్రతిపాదిస్తున్న నేపథ్యంలో వైస్ చాన్సలర్ ప్రొ.రవీందర్, వివిధ విభాగాల అధికారులతో కలిసి డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్ ప్రతిపాదిత మార్గాలను పరిశీలిం చారు. ఓ.యూను కలుపుతూ ప్రస్తుతం కొనసాగుతున్న వివిధ రహదారుల్లో నిత్యం ట్రాఫిక్ రద్దీ నెలకొంటున్న దశలో ఓ.యూ అధికార యంత్రాంగం వివిధ ప్రత్యామ్నాయ రోడ్లను కొత్తగా ప్రతిపాదిస్తోంది. ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా ఓ.యూ అభివృద్ధికి తాము కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమీషనర్ రవికిరణ్, ఇంజనీరింగ్ అధికారులు రహీం, అనిల్ రాజ్, ఆశలత, స్వర్ణలత, వెంకటేష్, పట్టణప్రణాళికాధికారి రజిత, తహసిల్దార్ మేమంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్మశాన వాటిక సమీపంలో మహిళ హత్య



రేణుక (ఫైల్)

జీడిమెట్ల, ఆగస్టు 2 ప్రభాతవార్త: ఓ మహిళ దారుణ హత్యకు గురైన సంఘటన సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సిఐ వెంకటేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం.. సూరారం కట్ట మైసమ్మ చెరువు కింద స్మశానవాటిక సమీపంలో ఓ మహిళ మృతదేహం ఉందని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి ఆధారాలు సేకరించి పోస్టుమార్టం కోసం గాంధీకి తరలించారు. మృతురాలిని రేణుక(ధరణి)(32)గా గుర్తించామన్నారు. ఈమెకు ఏడు సంవత్సరాల కిందట సురేష్ అనే వ్యక్తితో వివాహామైందని వీరికి ఇద్దరు సంతానం ఉన్నారు. కొంతకాలం క్రితం భర్తతో విడిపోయి సెంట్‌మెరీస్ స్కూల్‌లో వాచ్‌మెన్‌గా పనిచేస్తున్న సాయి అనే వ్యక్తితో గండిమైసమ్మలోని డాక్టర్‌బస్తీలో నివాసం ఉంటుందన్నారు. కాగా 7 ఫిబ్రవరి 2023న జీడిమెట్ల పిఎస్ పరిధిలో జరిగిన దేవి అనే మహిళ హత్యకేసులో నిందితురాలు. ప్రస్తుతం మృతురాలు బెయిల్‌పై ఉందని మంగళవారం జీడిమెట్ల పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి సంతకం చేసినట్లు విచారణలో తేలిందన్నారు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టామన్నారు. సంఘటనా స్థలాన్ని బాలానగర్ డిసిపి శబరీష్, ఏసిపి వెంకట్‌రెడ్డిలు సందర్శించి దర్యాప్తు వేగవంతం చేయాలని ఆదేశించారు.

## అనుమతుల్లేని రెండు నిర్మాణాలు సీజ్

నిబంధనలు ఉల్లంఘిస్తే ఉపేక్షించం : కమిషనర్ సత్యనారాయణరావు

వార్త ప్రభావం




దుండిగల్‌లో అనుమతుల్లేని షెడ్డును సీజ్ చేస్తున్న కమిషనర్ సత్యనారాయణరావు

దుండిగల్, ఆగస్టు 2 ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో కొనసాగుతున్న అనుమతుల్లేని నిర్మాణాలపై మంగళవారం ప్రభాతవార్తలో ‘ అక్రమానికో ప్యాకేజీ ’ పేరుతో ప్రచురితమైన కథనానికి మున్సిపల్ అధికారులు స్పందించారు. కమిషనర్ సత్యనారాయణ రావు, ఇన్‌చార్జి టిపిఓ సాయిబాబాలు వివిధ వార్డులలో పర్యటించి పలు నిర్మాణాలకు అనుమతుల్లేవని గుర్తించారు. ఈమేరకు దుండిగల్‌లో అనుమతుల్లేని భారీషెడ్డు, గాగిల్లాపూర్‌లో ఓ నిర్మాణానికి నోటీసులు జారీ చేసి సీజ్ చేశారు. ఈసందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ నిర్మాణారులు టిఎస్‌బిపాస్ లేదా హెచ్‌ఎండిఏలో ధరఖఖాస్తు చేసుకొని అనుమతులు పొందాలన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం భవనం నిర్మాణాన్ని కొనసాగించాలని సూచించారు. ఇక నుండి ఆయావార్డుల్లో స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహిస్తామన్నారు. అనుమతులు లేకుండా ప్రభుత్వ నిబంధనలను ఉల్లఘించి నిర్మాణాలను చేపడితే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. అడ్డదారిలో నిర్మాణాలు కొనసాగిస్తామంటే కూల్చివేతలు చేపట్టడంతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో చైన్‌మెన్లు పాల్గొన్నారు.

## విద్యారంగంలో మార్పురాకుంటే.. కెసిఆర్‌ను గద్దెదింపేవరకు పోరాటం

ఎబివిపి జాతీయ కార్యదర్శి అంకిత పవార్




సమావేశంలో మాట్లాడుతున్న అంకిత పవార్, ఝాన్సీ

హైదరాబాద్, ఆగస్టు 2,ప్రభాతవార్త: విద్యారంగంలో మార్పురాకుంటే.. రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వాన్ని గద్దెదింపే వరకు ఎబివిపి పోరాడుతుందని జాతీయ కార్యదర్శి అంకిత పవార్ అన్నారు. ఈమేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో కెసిఆర్ కుటుంబం పాలనతో దోపిడీ చేస్తుందన్నారు. సిఎం కెసిఆర్ కవిత దేశవ్యాప్తంగా లిక్కర్‌రాణిగా ఫేమస్ అయ్యిందని ప్రజలకు అమె చేసిందని ఏమీ లేదన్నారు. తాను దేశవ్యాప్తంగా విద్యార్థుల సమస్యలు తెలుసుకోవడంలో భాగంగా తెలంగాణలో పర్యటించడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని హాస్టళ్లలో బాలికల హాస్టళ్లలో మాట్లాడుతున్నప్పుడు బాత్రూంలు సరిగ్గా లేవని తేలిందన్నారు.రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ ఝాన్సీ మాట్లాడుతూ పరేడ్‌గ్రౌండ్‌లో నిర్వహించిన కథనభేరి బహిరంగ సభ విజయవంతమైందన్నారు. తెలంగాణలో వివక్షకు గురైన విద్యారంగాన్ని కెసిఆర్‌పై ఉన్న వ్యతిరేకత మొన్నటిసభలో రుజువైందన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కమల్ సురేష్, సిటీ సెక్రటరీ శ్రీకాంత్, పృధ్వీ,శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# గోషామహల్ కాషాయంలో టిక్కెట్టు రేసు

**గోషామహల్ బిజెపిలో టికెట్ కోసం ఎవరికి వారే ముమ్మర ప్రయత్నాలు**
**రేసులో ఐదుగురు కార్పొరేటర్లు**
**మరో నలుగురు టిక్కెట్ కోసం అంతర్గతంగా ప్రయత్నాలు**

గోషామహల్, ఆగస్టు 2 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తుండడంతో గోషామహల్ నియోజకవర్గంలో బిజెపిలో టిక్కెట్ ఫైల్ రసవత్తరంగా సాగుతుంది. స్థానిక శాసన సభ్యులు రాజాసింగ్‌పై పెట్టిన సస్పెషన్ ఎత్తి వేయక పోవడంతో గోషామహల్ నియోజకవర్గంలో ఈ సారి టిక్కెట్ రేసులో ఉన్నారు. బిజెపి యువ నాయకులు మూల విక్రమ్‌గౌడ్ నివాసానికి బిజెపి ఎన్నికల కమిటి చైర్మన్ శాసనసభ్యులు ఈటెల రాజేందర్ వెళ్లిన తరువాత గోషామహల్ నియోజక వర్గం బిజెపి జోరుగా రాజకీయ రచ్చ మొదలైంది. ఏకంగా తానే ఈసారి గోషామహల్ నియోజకవర్గం అభ్యర్థిని మీడియా ముం దు వెల్లడిం చడంతో నియోజ కవర్గం లోని కార్పొరేటర్లు, గొల్కొండ జిల్లా బిజెపి అధ్యక్షులు, కార్యవర్గంలో జోష్ వచ్చి ఏకంగా సమావేశం నిర్వహించి విక్రమ్‌గౌడ్ ఎలా బిజెపి అ బ. ్య ర్ధి న ని ప్రకటించుకుం టారని వ్య తి రే క రిం చా రు. విక్రమ్‌గౌడ్ చేసిన వ్యాఖ్యల వెనుక రాష్ట్ర పార్టీ నేతలతోపాటు ఢీల్లి పెద్దల మద్దతు కూడా జోరుగా ఉందనే ప్రచారం గోషామహల్ నియోజకవర్గంలో జరుగుతుంది. గత ఏడాది ఆగస్టు మాసంలో పార్టీ అధిష్టానం గోషామహల్ నియోజకవర్గం బిజెపి శాసనసభ్యులుగా కొనసాగుతున్న టి.రాజాసింగ్‌పై సస్పెన్షన్ ఎత్తి వేయక పోవడం కూడా కారణమని తెలుస్తుంది. బిజెపి కేంద్ర అధిష్టానాన్ని రాజాసింగ్ కలిసినట్లు నియోజక వర్గంలో షికార్లు, పుకార్లు చేస్తున్నాయి.మూడవ సారి కేంద్రంలో కొనసాగడానికి ఎంపిల అవసరం బిజెపి ఎంతో ఉంది.హిందుత్వతం కలిగిన నాయకుడిగా ఉన్న టి.రాజాసింగ్‌ను బిజెపి పార్లమెంట్ అభ్యర్థిగా జహీరాబాద్ లేదా, సికింద్రాబాద్ నుంచి బరిలో దింపే అవకాశం ఉందని తెలిసింది. దీంతో తెలంగాణ బిజెపి అధ్యక్షుడు,కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డిని అంబర్‌పేట నియోజకవర్గం నుంచి నవంబర్ లేదా,డిసెంబర్ మాసంలో జరిగే శాసన సభ ఎన్నికల్లో బరిలో ఉంటారని పుకార్లు చేస్తున్నాయి.

బిజెపి కంచు కోటగా మారిన గోషామహల్ నియోజకవర్గం నుంచి గోల్కొండ జిల్లా బిజెపి అధ్యక్షులు వి.పాండుయాదవ్, నాలుగుసార్లు కార్పొరేటర్‌గా విజయం సాధించి జిహెచ్‌ఎంసిలో ఫ్లోర్‌లీడర్‌గా కొనసాగుతున్న గొంటి శంకర్ యాదవ్,కార్పొరేటర్లు డాక్టర్ సురేఖ ఓంప్రకాష్‌బిస్వా,లాల్‌సింగ్‌లు తాము కూడా టిక్కెట్ రేసులో ఉన్నామని ఇటీవల జరిగిన గోషామహల్ నియోజకవర్గం బిజెపి ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో ప్రకటించారు. ఇప్పటికే తాను గోషామహల్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థిని నేనే అని చెప్పిన మాజీ మంత్రి మూల ముఖేష్‌గౌడ్ కుమారుడు మూల విక్రమ్‌గౌడ్ బరిలో ఉన్నారు. అధిష్టానం ఆశీస్సులు ఎవరికి దక్కుతాయో వేచి చూడాల్సిందే.

## యువతి ప్రాణాలను కాపాడిన పోలీసులు

కెపిహెచ్‌బి కాలనీ, ఆగస్టు 2, ప్రభాతవార్త : పోలీసులు సకాలంలో స్పందిస్తే ఎలా ఉంటుందో చూపించడమే కాకుండా ఓ యువతి ప్రాణాలు కాపాడారు. వివరాల్లోకి వెళితే మంగళవారం సాయంత్రం పొద్దుపోయాక ఓ మహిళ గాబరాపడుతూ కెపిహెచ్‌బి కాలనీ పోలీసుల దగ్గరికి వెళ్ళి తన కూతురు కనిపించడంలేదని బోరున విలపిస్తూ ఆశ్రయించింది. తన కూతురు రోజూ ఫోన్‌లో, సోషల్ మీడియాలో, ఇంస్టాగ్రామ్‌లో చాటింగ్ చేస్తూ ఎక్కువ సమయం దాని మీదే గడుపుతోందని తాను గట్టిగా మందలించాను అని వారికి చెప్పింది. తల్లి మందలించడంతో మనస్థాపానికి గురైన సదరు యువతి కాలేజ్‌కి అని వెళ్ళి సాయంత్రం అయినా ఇంటికి తిరిగి రాలేదు. దీంతో ఆందోళనకు గురైన ఆ తల్లి పోలీసులను ఆశ్రయించింది. వెంటనే యాక్షన్‌లోకి దిగిన పోలీసులు ఆ యువతి ఫోన్ సిగ్నల్ ట్రేస్ అవ్ చేసి యువతి ఫోన్ సిగ్నల్ కేబుల్ బ్రిడ్జి వద్ద చూపిస్తుండటంతో వెంటనే మాదాపూర్ పోలీసులకు సమాచారం అందించారు. మాధాపూర్ పోలీసులకు చెప్పడంతో వారు వెంటనే కేబుల్ బ్రిడ్జి వద్ద లేక్ పోలీసులకు సమాచారం అందించారు. అలర్ట్ అయిన లేక్ పోలీసులు రంగంలోకి దిగి కేబుల్ బ్రిడ్జ్‌పై నుంచి నీళ్లల్లోకి దూకిన ఆ యువతి ప్రాణాలు కాపాడారు. వెంటనే ఆమెని సమీప హాస్పిటల్‌కి తరలించారు. ఆమె ప్రస్తుతం ఆరోగ్యంగా ఉంది. కెపిహెచ్‌బి కాలనీ పోలీసులు క్విక్ రియాక్షన్ ఓ నిండు ప్రాణాన్ని కాపాడటంతో అందరూ వారిని కొనియాడుతున్నారు. ఈ సంఘటనలో పోలీసులు ఏమాత్రం అలసత్వం వహించినా ఓ యువతి నిండు ప్రాణాలు గంగలో కలిసేవని పేర్కొన్నారు. ఫిర్యాదు చేయడానికి వచ్చిన వెంటనే వారు స్పందించడం మాధాపూర్ పోలీసులకు సమాచారం అందించడం అంతా క్షణాల్లో జరిగిపోయింది. సాంకేతికతను ఉపయోగించి పోలీసులు ఓ నిండు ప్రాణాన్ని కాపాడటంతో ప్రజలు పోలీసులను మెచ్చుకుంటున్నారు.

## టిటిడి ఆధ్వర్యంలో ' నీతి కథల పోటీలు

సైఫాబాద్, ఆగస్టు 2 ప్రభాతవార్త: తిరుమల తిరుపతి దేవస్థానములు (టిటిడి), హిందూ ధర్మ ప్రచార పరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో టిబర్టి వద్దగల టిటిడి కళ్యాణ మండపం తిరునిలయంలో ఈ నెల 9వ తేదీన ‘కథ చెపుతారా ఊ కొడతాం’ నీతి కథల పోటీలు విద్యార్థులకు జరగనున్నాయి. 5 సంవత్సరాల నుంచి 10 సంవత్సరాలలోపు విద్యార్థులను ఒక గ్రూపుగా, పది నుంచి 15 సంవత్సరాల లోపు విద్యార్థులను సీనియర్స్ గ్రూపుగా విభజించి టిటిడి, పరిషత్ పోటీలను నిర్వహిస్తున్నది. ఉపాధ్యాయులు తమ విద్యా సంస్థల నుంచి విద్యార్థులను తీసుకువచ్చి పోటీలలో పాల్గొనవలసిందిగా పరిషత్ ఒక ప్రకటనలో పేర్కొంది.

## ఆనంద్‌గల్లీలో గుంతల మయంగా మారిన రహదారి



చార్మినార్, ఆగస్టు 2 ప్రభాతవార్త : ఘాన్సీ బజార్ డివిజన్ పరిధిలోని ఆనంద్‌గల్లీలో రహదారి గుంతలు మయంగా మారటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారు.ఆనంద్‌గల్లీలో కొంత వరకు మాత్రమే కొత్తగా రహదారిని ఏర్పాటు చేసి మిగతా రోడ్డును అధికారులు విడిచి పెట్టారు.దీనికి తోడు రహదారి మొత్తం శిథాలావస్థకు చేరుకుంది.కనీసం ప్రజలు నడిచి వెళ్ళటానికి కూడ అవకాశం లేదు.నిత్యం ఆనంద్‌గల్లీ రహదారిపై వేలాది వాహనాలు నడుస్తుంటాయి.గుంతలలో ప్రయాణం చేస్తున్న సమయంలో వాహనదారులు అదుపు తప్పి ప్రమాదాలు బారిన పడుతున్నారు.గత రెండు నెలలు నుంచి ఆనంద్ గల్లీలో కొత్త రోడ్డును ఏర్పాటు చేయకుండ అధికారులు తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని స్థానిక ప్రజలు తమ ఆవేదన వ్యక్తం చేశారు.ఇటీవల కురిసిన వర్షానికి రహదారిలోని గుంతలలో నీరు చేరటంతో పాదచారులు ప్రమాదవశాత్తు జారిపడి గాయాల పాలవుతున్నారు..ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఆనంద్‌గల్లీలో గుంతలు మయంగా మారిన రహదారిలో కొత్త రోడ్డును ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## రాజేంద్రనగర్‌లో ఆర్టీసీ ఉద్యోగులు సంబరాలు



కార్యక్రమంలో పాల్గొన్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్,ఆర్టీసీ ఉద్యోగులు

మైలార్‌దేవ్‌పల్లి,ఆగస్టు 2 ప్రభాతవార్త : ఆర్టీసీ ఉద్యోగుల దశాబ్దాల కలను నెరవేర్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్‌కే దక్కుతుందని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు.టిఎస్ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తూ ప్రభుత్వం నిర్ణయానికి కృతజ్ఞతగా బుధవారం రాజేంద్రనగర్ ఆర్టీసీ డిపో వద్ద ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో ఉద్యోగులు సంబరాలు నిర్వహించారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్,ఆర్టీసీ ఉద్యోగులు ముఖ్యమంత్రి కేసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీకాంత్‌గౌడ్,డివిజన్ కార్పొరేటర్ అర్చన జయ ప్రకాష్,డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు ధర్మారెడ్డి, కార్యదర్శి మహేష్,మహిళా నాయకులు, కార్యకర్తలు,ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఖైరతాబాద్ మహాగణపతికి వెల్డింగ్ పనులు

ఖైరతాబాద్, ఆగస్టు 2 ప్రభాతవార్త: రాష్ట్రంలో అతి పెద్ద వినాయకుడి ప్రతిమకు దాదాపు 30శాతం వరకు వెల్డింగ్ పనులు పూర్తయ్యాయి. జిల్లాల, ఇతర ప్రాంతాల నుంచి ఈ మహాగణపతిని దర్శించుకునేందుకు బారులుతీర భక్తులు తరలివచ్చి మహాగణపతిని దర్శించుకోనున్నారు. ఇప్పటికే భక్తులకు ఆకర్షణీయంగా ఉండే విధంగా ఉత్సవ కమిటీ నిర్వహక బృందం సహజ రంగులతో సిద్ధం చేస్తోంది. గతంలో కన్నా భక్తులకు కనువిందు చేసేలా చర్యలు తీసుకుంటున్నారు. భారీ విగ్రహ ప్రతిమతో పాటుగా ఇరువైపులా పలు విగ్రహాలు ఏర్పాటు చేసేందుకు నిర్వాహక పనులు చేస్తున్నారు. భక్తులకు ఇబ్బం దులు కలుగకుండా భారీ వినాయకుడి ప్రతిమ ముందు రాకపోక లకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఇప్పటి నుంచే అన్ని జాగ్ర త్తలు తీసుకుంటున్నారు. వివిఐపిలకు, భక్తులకు ఖైరతాబాద్ మహాగణపతి చవితి రోజున అందరికి దర్శనమివ్వనున్నాడు.

## ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేయడం అభినందనీయం : గజ్జెల నాగేశ్



జెబిఎస్‌లోని కంటోన్మెంట్ డిపోలో ఆర్టీసి ఉద్యోగులకు స్వీట్లు పంపిణీ చేస్తున్న గజ్జెల నాగేశ్ తదితరులు

కంటోన్మెంట్, ఆగస్టు 2 ప్రభాతవార్త: ఆర్టీసి సంస్థను ప్రభుత్వంలో విలీనం చేసేందుకు ముఖ్య మంత్రి కేసిఆర్ చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకున్నారని,దీంతో 43 వేల మంది ఆర్టీసి ఉద్యోగులకు మేలు జరిగిందని తెలంగాణ రాష్ట్ర బేవరేజెస్ కార్పోరేషన్ చైర్మన్ గజ్జెల నాగేశ్ తెలిపారు. ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేసినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ బుధవారం సికింద్రాబాద్ కంటోన్మెంట్ డిపోలో ఆర్టీసి ఉద్యోగులకు గజ్జెల నాగేశ్ ఆధ్వర్యంలో ఉద్యోగులందరికి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి ఉద్యోగ సంఘం నాయకులు లాలయ్య, సుధాకర్ యాదవ్, సంజీవరెడ్డి, ప్రభాకర్, బిఆర్ఎస్ నాయకులు రావుల సతీష్, నాగేశ్ యాదవ్, యాదగిరి, శివ, ప్రవీణ్ పాల్గొన్నారు.

## దంత వైద్యశిబిరం



విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

నిజాంపేట, ఆగస్టు 2 ప్రభాతవార్త : నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని విఆర్ఎస్‌విజ్ఞానజ్యోతి పాఠశాలలో దంత వైద్య శిబిరం నిర్వహించారు. మమత మెడికల్ కళాశాల ఎండి డా.నయన్‌రాజ్, దంతవైద్య కళాశాల డీన్, ప్రిన్సిపాల్ డా.రాజశేకర్ ఆధ్వర్యంలో 10మంది నిపుణులు సుమారు 1300 మంది విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించడంతో పాటు నోటి పరిశుభ్రత, బ్రషింగ్ పద్ధతులు, ఫ్లాసింగ్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా పాఠశాల డైరెక్టర్ విజయరాణి మాట్లాడుతూ వైద్యశిబిరం విజయవంతం అవడానికి సహకరించిన డా.నయన్‌రాజ్, డా.రాజశేఖర్‌లకు అభినందనలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు

నిజాంపేట, ఆగస్టు 2 ప్రభాతవార్త : నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాజీవ్‌గృహకల్పకు చెందిన రాజేష్, సాయి, నవీన్, వీరేందర్, బాబు, మహేష్, దేవేందర్, బాలాజీలు తమ మిత్రులతో కలిసి మైనార్టీ సెల్ చైర్మన్ ఎండి. అంజద్ ఆధ్వర్యంలో టిపిసిసి అధికార ప్రతినిధి కొలన్ హన్మంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈమేరకు వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. హన్మంత్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలపై నిరంతరం పోరాటం చేస్తున్న టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి నాయకత్వానికి ఆకర్షితులై నేడు పెద్దసంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారన్నారు. కార్యక్రమంలో డా.అవిజెజేమ్స్, సంజీవరెడ్డి, ఎన్ఎంసి కాంగ్రెస్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్‌రెడ్డి, అమృతయ్య, లక్ష్మణ్, రఫాత్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.


## మార్వాడీల సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు



ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజుకు వినతి పత్రం అందజేస్తున్న మార్వాడీలు

దుండిగల్, ఆగస్టు 2 ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలకు చెందిన మార్వాడీ సంఘం సభ్యులు బుధవారం ప్రభుత్వ విప్, మేడ్చల్ బిఆర్ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజును ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందన్నారు. మార్వాడీలు ఎదుర్కోంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరితంగా పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో ఆయాప్రాంతాల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## ఘాన్సీబజార్‌లో భాగవత్ కార్యక్రమం



చార్మినార్, ఆగస్టు 2 ప్రభాతవార్త : అధిక మాసం సందర్భంగా బుధవారం ఘాన్సీ బజార్‌లో భాగవత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పలు ప్రాంతాలకు చెందిన వందలాది మంది భక్తులు భాగవత్ కార్యక్రమంలో పాల్గొన్నారు.భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.భాగవత్ కార్యక్రమం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు పురుషోత్తం శర్మ,పండిత్ విశేష్‌శర్మ,టి.సునీల్ కుమార్,రవీందర్,శేష్ కుమార్ గోయల్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యత పాటించాలి

**కార్పోరేటర్ వెంకటేష్‌గౌడ్**



సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న కార్పోరేటర్ వెంకటేష్‌గౌడ్

కెపిహెచ్‌బి కాలనీ, ఆగస్టు 2, ప్రభాతవార్త : సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని కార్పోరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ పేర్కొన్నారు. బుధవారం శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండలోని దత్తాత్రేయ కాలనీ ఫేస్ 2లో పది లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను డివిజన్ కార్పోరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ నూతన సీసీ రోడ్ల నిర్మాణాలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డు మీద నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో సీసీ రోడ్డు నిర్మించాలని సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్‌కు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సమ్మారెడ్డి, ఉపాధ్యక్షులు కాశినాథ్‌యాదవ్, చిన్నోళ్ళ శ్రీనివాస్, కాలనీ వాసులు జగదీష్, శంకర్‌గౌడ్, నిరంజన్‌గౌడ్, అశోక్, శ్రీనివాస్, రామకృష్ణ, మధుసూదన్‌రెడ్డి, రామచంద్రుడు, బిఎస్ఆర్ కాంత్, ఏఈ శ్రావణి, వర్క్ ఇన్స్‌పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 5న తెలుగు విశ్వవిద్యాలయ సంస్కృతి పురస్కార ప్రదానోత్సవం

నాంపల్లి, ఆగస్టు 2 ప్రభాతవార్త : అంతర్జాతీయంగా తెలుగు భాషా, సాంస్కృతిక, ఆధ్యాత్మిక వికాసానికి చిరస్మరణీయంగా సేవలందిస్తున్న లండన్‌లోని యునైటెడ్ కింగ్‌డమ్ తెలుగు అసోసియేషన్ యుక్తాకు ఈ ఏడాది పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం మండలి వెంకట కృష్ణారావు పేరిట ఆయన కుమారుడు మండలి బుద్ధప్రసాద్ నెలకొల్పిన సంస్కృతి పురస్కారాన్ని అందజేయనున్నట్లు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య భట్టురమేష్ తెలిపారు. ఈ నెల 5 శనివారం సాయంత్రం 3గంటలకు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో యుక్తా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సత్యప్రసాద్ కిల్లీకి తెలుగు విశ్వవిద్యాలయ సంస్కృతి పురస్కారాన్ని ప్రదానం చేయనున్నట్లు రిజిస్ట్రార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భారత దేశ సుప్రీం కోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ ముఖ్యఅతిథిగా, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్, ఏపి శాసనసభ పూర్వ ఉపసభాపతి డా. మండలి బుద్ధప్రసాద్, విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు ఆచార్య తంగెడ కిషన్‌రావు తదితరులు విశిష్ట అతిథులుగా పాల్గొంటారని భట్టురమేష్ చెప్పారు.

## లీజ్‌దారుల కళ సిఎం కేసిఆర్‌తో సాకారం అయింది

**మంత్రి తలసాని**



క్రమబద్ధీకరణ కోసం లీజ్ ల్యాండ్ దారులకు జీవోను అందజేస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితరులు

అడ్డగుట్ట,ఆగస్టు 2 ప్రభాతవార్త: ఎన్నో సంవత్సరాల నుంచి లీజ్ ల్యాండ్‌లో ఇండ్లు నిర్మించుకొని సావాసం చేస్తున్న లీజ్‌దారులకు యాజమాన్యపు హక్కు కల్పించేందుకు ముఖ్య మంత్రి కేసిఆర్ ప్రభుత్వానికే దక్కిందని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. బుధవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని తలసాని నివాసంలో సనత్ నగర్ నియోజకవర్గంలోని జీరా కాలనీలో లీజ్ లా ్యండ్‌లో ఇండ్లు నిర్మించుకున్న 134 ఇండ్లకు ఎస్థలాలకు ఫ్రీ హోల్డ్ చేస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో పత్రాన్ని కాలనీ వాసులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని మాట్లాడుతూ 1934 సంవత్సరంలో ఏర్పడిన జీరా కాలనీ వాసుల కళను మనసున్న మహారాజు సిఎం కేసిఆర్ పెద్ద మనసుతో సాకారం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జీరా కాలనీ అధ్యక్షుడు మాడపు చంద్రశేఖర్,ప్రధాన కార్యదర్శి రామక్రిష్ణయాదవ్, ఉపాధ్యక్షులు విజయ్, రాజన్,గాంధీ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసి కుటుంబాల్లో వెలుగులు నింపిన వ్యక్తి సిఎం కెసిఆర్

**ముషీరాబాద్ డిపోలో సంబురాల్లో పాల్గొన్న విఎస్ఆర్**



కార్యక్రమంలో పాల్గొన్న విఎస్ఆర్, ఆర్టీసి ఉద్యోగులు, కార్మికులు

చిక్కడపల్లి, ఆగస్టు 2 ప్రభాతవార్త: ఆరీసి కార్మికులను, ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం వల్ల ఆ ఉద్యోగుల కుటుంబాల్లో సిఎం కెసిఆర్ వెలుగులు నింపారని బిఆర్ఎస్ రాష్ట్ర నేత, మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆర్టీసిని ప్రభుత్వంలోవిలీనం చేయడాన్నిసంతోషం వ్యక్తంచేస్తూ ముషీరాబాద్-2 డిపోస్థానిక డిపో మేనేజర్ టి.కిషన్‌రావు అసిస్టెంట్ మేనేజర్(ట్రాఫిక్) వి.కల్యాణీ, అసిస్టెంట్ మేనేజర్(మెకానిక్) సతీష్‌కుమార్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ జె.కిషన్‌లతో కలిసి సిఎం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకంచేశారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు నేతా శ్రీనివాస్, సిరిగిరి శ్యామ్, కార్తీక్‌యాదవ్, టక్కర్, అనీల్, కుమార్, జ్యోనీ, కల్పన, రేఖ, వంశీ, సాయియాదవ్, అరుణ్, సాయి, రాహుల్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## జీవో 59ప్రకారం దరఖాస్తు చేసుకున్న వారందరి స్థలాలను రిజిస్ట్రేషన్ చేయాలి

**గాంధీనగర్ డివిజన్‌బ కార్పొరేటర్ పావనీ వినయకుమార్**



హైదరాబాద్ జిల్లా రెవెన్యూ అధికారి వెంకటాచలంను కలిసి గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావని వినయకుమార్

చిక్కడపల్లి, ఆగస్టు 2 ప్రభాతవార్త: గాంధీనగర్ డివిజన్‌లోని జవహర్‌నగర్ ఎస్సార్టీ, టిఆర్టీ క్వార్టర్స్ వెనుకాల ఉన్న ఖాళీ స్థలాలను జీవో 59 ప్రకారం దరఖాస్తులు చేసుకున్న అర్హులందరి రిజిస్ట్రేషన్‌లు పూర్తి చేయాలని స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్ కోరారు. ఈ మేరకు బుధవారం హైదరాబాద్ జిల్లా రెవెన్యూ అధికారి వెంకటాచలంను బిజెవైఎం పూర్వ జిల్లా అధ్యక్షుడు ఎ.వినయకుమార్‌తో కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. జీవో 59 కింద ప్రస్తుతం వారికున్న కట్టడాల వెనుకాల ఉన్న స్థలాలను కూడా రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తులు చేసుకున్నారని, వెంటనే సర్వే చేయించే కార్యక్రమాన్ని చేపట్టాలని, 40 సంవత్సరాలుగా నివాసముంటున్న వందలాది మంది లబ్ధిదారులు ఎప్పుడెప్పుడా అని రిజిస్ట్రేషన్ చేస్తారని ఎదురుచూపులు చూస్తున్నారని, కాని నేటికి వారి సమస్య అపరిష్కతంగా మిగిలిపోయి ఉందన్నారు. ఈ ప్రాంతంలో కార్మికుల కుటుంబాలే అధికంగా ఉంటున్నారని, అధికారులఉ వీరి పట్ల సానుకూలంగా ఉండాలని అన్నారు.

## వాటర్ ట్యాంకర్ ఢీకొట్టడంతో తొంబై ఏళ్ల వృద్ధుడు మృతి

చార్మినార్,ఆగస్టు 2 ప్రభాతవార్త : సైకిల్ మీద వెళుతున్న తొంబై ఏళ్ల వృద్ధుడిని వాటర్ ట్యాంటర్ ఢీ కొట్టడంతో ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన బుధవారం చార్మినార్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.పోలీసుల కథనం ప్రకారం.. హుస్సేనీఆలం ప్రాంతానికి చెందిన మీర్ అలీ (90) బుధవారం మధ్యాహ్నం సైకిల్‌పై మదీనా సమీపంలో ఉన్న ఆసుర్‌ఖానాకు వచ్చాడు.అసుర్‌ఖానా నుంచి ఇంటికి రెండు గంటల సమయంలో సైకిల్‌పై మదీనా నుంచి హుసేనీఆలం వెళుతున్నాడు.అదే సమయంలో వెనుక నుంచి వచ్చిన వాటర్ ట్యాంకర్ సైకిల్‌పై వెళుతున్న మీర్ అలీని ఢీ కొట్టింది. ఈ సంఘటనలో తీవ్ర గాయాల పాలైన మీర్ అలీని పోలీసులు చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వృద్ధుడు మీర్ అలీ మీతి చెందాడు.ప్రమాదానికి కారకుడైన వాటర్ ట్యాంకర్ డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకీ తీసుకున్నారు. ఈ కేసును చార్మినార్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఎరుకల జాతిని గుర్తించి ఎమ్మెల్సీ ఇచ్చిన సిఎం కెసిఆర్‌కు కృతజ్ఞతలు

సైఫాబాద్, ఆగస్టు 2 ప్రభాతవార్త: అనేక దశాబ్దాల ఉద్యమ పోరాటాల ఫలితంగా ఎరుకల సామాజిక వర్గానికి రాష్ట్ర శాసన మండలిలో కుర్ర సత్యనారాయణకు ఎంఎల్‌సిగా అవకాశం లభించిందని తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం తోపాటు అనేక ఎరుకల సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. రాష్ట్ర ప్రభుత్వానికి ఎరుకల సంఘాలు కృతజ్ఞతలు తెలిపాయి. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు ఎరుకుల సంఘాలు రాష్ట్ర ప్రభుత్వానికి అండగా ఉంటూ వచ్చాయని, ఇప్పటి వరకు దేశంలో ఎరుకల జాతిని ఏ ప్రభుత్వాలు గుర్తించలేదని, తొలిసారిగా బిఆర్ఎస్ ప్రభుత్వం గుర్తించి ఎంఎల్‌సి అవకాశం కల్పించినందుకు సిఎం కెసిఆర్, రాష్ట్ర మంత్రులు కెటిఆర్, టి.హరీష్‌రావులకు ఎరుకల జాతి తరపున తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం చైర్మన్ కుతాడి శ్రీనివాస్, అధ్యక్షుడు కుతాడి కుమార్, ఉపాధ్యక్షులు బుద్దా సత్యనారాయణ, రాంపల్లి నర్సింహా, శేఖర్, సంయుక్త కార్యదర్శి బి.రఘు తదితరులు హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలిపారు.

## సీనియర్ సిటిజన్స్‌కి ప్రభుత్వం అండగా ఉంటుంది : ఎమ్మెల్యే వివేకానంద్



ఎమ్మెల్యే వివేకానంద్‌కు వినతి పత్రం అందజేస్తున్న సీనియర్ సిటిజన్స్

పేట్‌బషీరాబాద్, ఆగస్టు 2 ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జీడిమెట్ల డివిజన్ పరిధిలోని ప్రసూననగర్ సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్, ఫెడరేషన్ ఆఫ్ సీనియర్ సిటిజన్స్ ఆర్గోనిసాటిన్స్ సభ్యులు బుధవారం ఎమ్మెల్యే వివేకానంద్‌ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా వారు టిఎస్ఆర్టీసి బస్సు సర్వీస్ టికెట్‌లపై అదనపు రాయతీ కల్పించేందుకు సహకరించడంతో పాటు సీనియర్ సిటిజన్స్ నివాసం ఉంటున్న ప్రాంతాలలో మొబైల్ హెల్త్‌క్యాంపులను ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ సమస్యను అసెంబ్లీలో ప్రస్తావించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేసేలా సహకరిస్తానన్నారు. కార్యక్రమంలో నాగేశ్వర్‌రావు, విద్యాసాగర్‌రెడ్డి, ఎస్.నాగేశ్వర్, నారాయణరావు, రమేష్, రాంచందర్, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

నిజాంపేట, ఆగస్టు 2 ప్రభాతవార్త : విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించడంలో భాగంగా ప్రగతినగర్ ఎలిప్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో గురువారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ ఓ ప్రకటనలో తెలిపారు. 11కెవి ఆర్‌జికె ఫీడర్ ల పరిధిలోని ఎలిప్‌సర్కిల్, వాసవిలేఅవుట్, సాయి నగర్ రోడ్, శ్రీలక్ష్మీలేఅవుట్, న్యూవిజేత సూపర్ మార్కెట్ తదితర ప్రాంతాలలో ఉదయం 10గంల నుండి మధ్యాహ్నం 1గంల వరకు, 11కెవి ప్రగతి నగర్ ఫీడర్ పరిధిలోని డాలర్స్‌హిల్స్, అపూరూప కాలనీ, ప్రగతి సెంట్రల్ స్కూల్, మథురానగర్ రోడ్, ఎన్టీఆర్ పార్కు పరిసర ప్రాంతాలలో మధ్యాహ్నం 2గంల నుండి సాయంత్రం 6గంల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారు. సమస్యను గుర్తించి వినియోగదారులు తమతో సహకరించాల్సిందిగా ఏఈ కోరారు.

## భారత సేవాశ్రం సంఘ్ ఆధ్వర్యంలో పుస్తకాల పంపిణీ



పుస్తకాలు పంపిణీ చేస్తున్న స్వామి మునీశ్వరానంద

ధర్నాచౌక్, ఆగస్టు 2, ప్రభాతవార్త: భారతసేవాశ్రం సంఘ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాల ను పంపిణీ చేశారు. బుధవారం కవాడిగూడలోని పాఠశాలలో దాదాపు 600 విద్యార్థులకు భారతసేవాశ్రం సంఘ్ హైదరాబాద్ అధ్యక్షులు స్వామి మునీశ్వరానంద నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతసేవాశ్రం సంఘ్ ఒక స్వచ్ఛంధ సంస్థ అని, ఆ సంస్థ ద్వారా తరచుగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ సేవకులు సంజీవకుమార్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, దేవదాసు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



మంచినీటి పైప్‌లైన్ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే, కార్పోరేటర్

హైదరాబాద్, ఆగస్టు 2 ప్రభాతవార్త: అంబర్‌పేట డివిజన్‌లో స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ బుధవారం 81.75 లక్షల నిధులతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అంతకు ముందు ఆయన కార్పోరేటర్ పద్మావెంకట్‌రెడ్డితో కలిసి 15లక్షల 75 వేల రూపాయలతో నిర్మించనున్న మంచినీటి పైప్‌లైన్‌లకు శంకుస్థాపన చేశారు. అనంతరం రెడ్ బిల్డింగ్ వద్ద 66 లక్షల రూపాయలతో సోమసుందర్‌నగర్, రామకృష్ణానగర్, డా.హనుమంతరావులైన్‌లు కలిపే సిసి రోడ్డు పనులకు కూడా ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కాలేరు మాట్లాడుతూ అంబర్‌పేట నియోజకవర్గంలో మౌలిక సదుపాయాలకు పెద్ద ఎత్తున అవకాశం కల్పిస్తున్నామని చెప్పారు. మరిన్ని నిధులతో ఇంకా అనేక అభివృద్ధి పనులు చేపట్టడానికి తగిన ప్రణాళికలను సిద్ధం చేస్తున్నామన్నారు. రోడ్లు, డ్రైనేజీ, మంచినీరు, విద్యుత్, పరిశుభ్రత వంటి పనులకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాల్లో అధికారులు, నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఇప్పటికే డివిజన్ లో ఎంతో అభివృద్ధి చేసాం

**ఓల్డ్‌బోయిన్ పల్లిలో 2వ రోజు పాదయాత్ర నిర్వహించిన ఎమ్మెల్యే మాధవరం**



ఓల్డ్‌బోయిన్ పల్లి డివిజన్‌లో గంగపుత్ర సంఘంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరం

బేగంపేట ఆగస్టు 2,ప్రభాతవార్త : కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని ఓల్డ్‌బోయిన్ పల్లి 119 డివిజన్‌లో ఇప్పటికే ఎంతో అభివృద్ధి చేసామని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. రెండవ రోజు పాదయాత్రలో భాగంగా శ్రీసాయి ఎన్‌క్లేవ్, బడే గూడా, మదర్సా, ముస్లీం బస్తీ, యాదవ్ బస్తీ,కుమ్మరి బస్తీ,యాదిరెడ్డికాలనీ శాంతినికేతన్ కాలనీ, బృందావన్ కాలనీ,సిండికేట్ కాలనీ,సాయి కృష్ణకాలనీ,విఠల్ ఎన్ క్లేవ్,సాయంత్రం వార్డు ఆఫీసు,హరిజన బస్తీ,విన్ సిటీ హాస్పిటల్, మల్లిఖార్జున కాలనీ,బాలజీ ఎన్‌క్లేవ్,మణికంఠ కాలనీ,టీచర్స్ కాలనీ,భవాని నగర్,ఎల్‌బినగర్, గంగాపుత్ర సంఘం (కోయబస్తీ) ఫ్రెండ్స్ కాలనీలలో ఆయన కార్పోరేటర్ ముద్దం నర్సింహ యాదవ్‌తో కల్సి పాదయాత్ర చేస్తూ ఇంటింటికి వెళ్లి ప్రజలను పలుకరిస్తూ వారి సమస్యలు అడిగి తెల్సుకోవడంతో పాటు వెంటనే ఆయా సమస్యలపై అధికారులకు సమాచారం ఇచ్చి వాటిని పరిష్కరింపచేసారు. గంగపుత్ర సంఘం భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో తమ సమస్యలను వారు ఎమ్మెల్యేకు వివరించగా తన దృష్టికి వచ్చిన అన్ని సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కారం చేస్తానని ఆయన వారికి హామీ ఇచ్చారు.అనంతరం చర్చి వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ఏ సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకు వచ్చినట్లైతే వీలైనంత త్వరగా పరిష్కరిస్తానన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు,మంత్రి కేటీఆర్ కృషితో నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో ప్రధాన సమస్యలైన తాగునీటి పైప్‌లైన్ల ఏర్పాటు,డ్రైనేజీ వ్యవస్థ ఆధునీకీకరణతో పాటు,సీసీ రోడ్ల నిర్మాణం తో పాటు సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడం జరిగిందన్నారు.రానున్న రోజుల్లో మరో సారి బీఆర్ఎస్ ను ప్రజలు ఆదరించినట్లైతే సమస్యలు లేకుండా చేస్తామని ఆయన వారికి హామీ ఇచ్చారు.

## ఓపెన్‌జిమ్ ఏర్పాటు చేయాలని కమిషనర్‌కు వినతి



బైరాగిగూడ సుబ్రహ్మణ్యస్వామి కాలనీ ఫేజ్-3లో ఓపెన్‌జిమ్‌ను ఏర్పాటు చేయాలని కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కార్పోరేటర్ తలారి చంద్రశేఖర్

నార్సింగి, ఆగస్టు 2 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ ఒకటో వార్డు పరిధిలో ఉన్న బైరాగిగూడ సుబ్రహ్మణ్య స్వామి పేజ్-3 కాలనీలో ఓపెన్ జిమ్‌ను ఏర్పాటు చేయాలని స్థానిక కార్పోరేటర్ తలారి చంద్రశేఖర్ బుధవారం మున్సిపల్ కమీషనర్ శరత్‌చంద్రకు వినతిపత్రంను అందజేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ ఓపెన్‌జిమ్‌తో పాటు చిన్న పిల్లలకు ఆట వస్తువులు ఏర్పాటు చేస్తే ప్రజలకు చాలా ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ఓపెన్ జిమ్ వలన స్థానికులు నిత్యం కసరత్తు చేసుకొని ఆరోగ్యంగా ఉండే వీలుంటుందన్నారు. పెద్దవాళ్ల వాకింగ్, పిల్లలు ఆటలు ఆడుకునేందుకు అవకాశం కల్పించాలని కమీషనర్‌ను కోరినట్లు తెలిపారు. ప్రజలంతా ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు. యాంత్రిక జీవనానికి అలవాటు పడి ఆదాయంపై పెడుతున్న శ్రద్ధ ఆరోగ్యంపై పెట్టడం లేదన్నారు. సంపాదించిన సొమ్ముతో సంతోషమయమైన జీవితంను గడుపాలంటే ఆరోగ్యం సహకరించాలన్న వాస్తవంను అందరూ దృష్టిలో ఉంచుకొని, రోజులో ఓ గంట సమయం నడక, ఆసనాలు, యోగ, ప్రాణాయామం, ధ్యానంలకు కేటాయించాలని కార్పోరేటర్ చంద్రశేఖర్ సూచించారు. వినతిపత్రం అందుకున్న వెంటనే కమీషనర్ శరత్‌చంద్ర స్పందిస్తూ వీలైనంత త్వరగా ఓపెన్‌జిమ్, పిల్లల ఆట వస్తువులు ఏర్పాటు చేయిస్తామని హామీనిచ్చారని చంద్రశేఖర్ తెలిపారు. కమీషనర్‌కు వినతిపత్రం అందించిన వారిలో కాలనీ అధ్యక్షులు రమేష్, ప్రధాన కార్యదర్శి మహేష్, సలహాదారు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## అఫ్జల్‌గంజ్ సిఐగా ఎస్ సంతోషం బాధ్యతల స్వీకరణ



అఫ్జల్‌గంజ్,ఆగస్టు 2 ప్రభాతవార్త:శాంతి భద్రతలను కాపాడేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని అఫ్జల్‌గంజ్ పోలీస్‌స్టేషన్ నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎస్.సంతోషం కోరారు. ఇక్కడ సిఐగా కొనసాగిన చిట్టి బుర్రాను నగర పోలీసు కమీషనర్ సి.వి.ఆనంద్ బదిలీ చేశారు. మారేడుపల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహించిన ఎస్.సంతోషంను అఫ్జల్‌గంజ్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా నియమిస్తూ నగర పోలీసు కమీషనర్ సివి.ఆనంద్ ఉత్తర్వులు జారీ చేశారు.2007 బ్యాచ్‌కు చెందిన ఎస్.సంతోషం అఫ్జల్‌గంజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా పదవి భాద్యతలు చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు తనవంతు కృషి చేస్తానని అన్నారు.శాంతిభద్రతలను విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.ఫ్రెండ్లీ పోలీసు,కమ్యూనిటి పోలీసు నినాదంతో శాంతి భద్రతలను కాపాడేందుకు గాను కుల మతాలకు అతీతకంగా పోలీసులకు సహకరించలని కోరారు.

## దేశచరిత్రలోనే అభినవపూలే తెలంగాణ సిఎం కెసిఆర్

**ఎంబిసి జాతీయ కన్వీనర్ కొండూరు సత్యనారాయణ**

చిక్కడపల్లి, ఆగస్టు 2 ప్రభాతవార్త: దేశచరిత్రలోనే సామాజిక న్యాయంపాటిస్తున్న అభినవపూలే తెలంగాణ సిఎం కెసిఆర్ అని ఎంబిసి జాతీయ కన్వీనర్ కొండూరు సత్యనారాయణ అన్నారు. తెలంగాణ స్వరాష్ట్ర అనంతరం దేశంలో అత్యంత వెనుకబడిన కులాలను గుర్తించి ప్రత్యేక ఎంబిసి కార్పొరేషన్ ఏర్పాటుతో పాటు బడుగులకు సంక్షేమ పథకాలు, కార్పొరేషన్ పదవులతో పాటు రాజ్యాంగబద్ధమై పదవుల్లో బడుగులకు పెద్దపీట వేశారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కులవృత్తులకు పూర్వ వైభవాన్ని తీసుకురావడంతో పాటు ఆర్థికంగా ఆదుకుంటూ స్వరాష్ట్ర సాధన అనంతరం రాజ్యాంగబద్ధమైన పదవుల్లో తొలి శాసనమండలి చైర్మన్ స్వామిగౌడ్ నుంచి మధుసూదనాచారి, బస్వరాజ్‌సారయ్య, ప్రస్తుతం ఎమ్మెల్సీగా నామినేట్ కాబోతున్న దాసోజుశ్రావణ్, కుర్ర సత్యనారాయణలకు గవర్నర్‌కోటాలో అవకాశం కల్పించారని అన్నారు. హైదరాబాద్ లాంటి చారిత్రక నగరాన్ని ప్రణాళికతో సిఎం కెసిఆర్ విజన్‌తో ప్రపంచపటంలో నిలిచే విధంగా విశ్వనగరంగా మారుస్తూ రూ.69,100కోట్లతో భాగ్యనగర్ మెట్రోరైల్ భారీ విస్తరణకు నిర్ణయించడం హర్షదాయకమన్నారు.

## శాంతి భద్రతలను కాపాడేందుకు సహకరమివ్వాలి



సుల్తాన్‌బజార్ ఎసిపి బాల గంగిరెడ్డిని సన్మానించిన భజరంగ్ సేనా ప్రతినిధులు ఎన్.ఆర్.లక్ష్మన్‌రావు గుప్త

బేగంబజార్,ఆగస్టు 2 ప్రభాతవార్త: శాంతి భద్రతలను కాపాడేందుకు గాను పోలీసులకు ప్రతి ఒక్కరు సహకరించాలని సుల్తాన్ బజార్ అసిస్టెంట్ కమీషనర ఆఫ్ పోలీసు బాల గంగిరెడ్డి అన్నారు.తెలంగాణ భజరంగ్ సేనా ఆధ్వర్యంలో ప్రతినిధులు ఎసిపి బాల గంగిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువ కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ భజరంగ్ సేనా అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మన్ రావుగుప్త,ప్రధాన కార్యదర్శి సూర్యశుక్లా,ఎం.మనోజ్, శ్రీనివాస్‌గుప్త,వినిత్‌యాదవ్,సచిన్ గోయల్ పాల్గొన్నారు.

## మంత్రి తలసానికి అభినందనలు తెలిపిన మారేడ్‌పల్లి ఇన్‌స్పెక్టర్లు

కంటోన్మెంట్,ఆగస్టు 2 ప్రభాతవార్త: మారేడ్‌పల్లి స్టేషన్ హౌజ్ అఫీసర్‌గా నూతనంగా బాధ్యత చేపట్టిన ఇన్‌స్పెక్టర్ తిమ్మప్ప, ట్రాఫిక్ సిఐ రామయ్యలు బుధవారం రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి మంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు.

## ఎస్ఎన్‌డిపి పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలి : మంత్రి సబితా ఇంద్రారెడ్డి


సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**సరూర్‌నగర్, ఆగస్టు 2 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గంలోని కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో జరుగుతున్న ఎస్ఎన్‌డిపి పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి అధికారులను ఆదేశించారు. జిల్లెలగూడ ఎస్‌వైఆర్ కన్వెన్షన్ హాల్‌లో మంగళవారం సాయంత్రం ప్రజాప్రతినిధులు, అధికారులతో మంత్రి ఎస్ఎన్‌డిపి పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చేపట్టిన పనులు, వాటి ప్రస్తుత పరిస్థితిపై ఆమె వారితో చర్చించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వర్షా కాలం నేపథ్యంలో ఎస్ఎన్‌డిపి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో మీర్‌పేట్ మేయర్ ముడావత్ దుర్గ దీప్‌లాల్ చౌహాన్, బడంగ్‌పేట్ డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్, జల్‌పల్లి మున్సిపల్ ఛైర్మన్ అబ్దుల్లా సాది, కమీషనర్లు వాణి, వసంత, అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను పరిష్కరించడం కోసమే బీజేపి చేరా : ఆకుల రాజేందర్

**నేరెడ్‌మెట్, ఆగస్టు 2 ప్రభాతవార్త:** మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో బీజేపి అభివృద్ధి కోసం సామాన్య కార్యకర్తగా కృషి చేయడమే కాకుండా ప్రజల కోసం బీజేపి పార్టీ నూతనంగా ప్రవేశపెడుతున్న పథకాలను ప్రతి ఒక్కరికి చేరేలా సైనికుడిగా పని చేస్తానని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే ఆకుల రాజేందర్ పేర్కొన్నారు. మంగళవారం ఈస్ట్ ఆనంద్‌బాగ్ రామచంద్ర ఎన్‌క్లేవ్‌లోని ఆయన నివాసంలో అభిమానులు, శ్రేయోభిలాషులు, మహిళా సోదరీమణులతో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్కాజిగిరి నియోజకవర్గ ప్రజలతో తనకు ఎంతో అనుబంధం ఉందని 2009 నుండి 2014వరకు ఎమ్మెల్యేగా ప్రజలకు ఎంతో సేవ చేసానని, నియోజకవర్గంలో మంచి పాలన అందించిన ఘనత తనకే దక్కుతుందన్నారు. రానున్న రోజుల్లో నియోజకవర్గ పరిధిలో బీజేపి అభివృద్ధికి సామాన్య కార్యకర్తగా పనిచేస్తానన్నారు. ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, బీజేపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి, రాష్ట్ర ఎన్నికల ప్రచార కమిటీ చైర్మన్ ఈటెల రాజేందర్ సలహా,సూచనల మేరకు ముందుకు సాగుతానన్నారు. నిత్యం ప్రజలతో ఉంటూ వారితో మమేకమై ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, వారి సమస్యలే తన సమస్యలుగా భావించి వాటిని తీర్చే బాధ్యత తానే తీసుకుంటానన్నారు. అనంతరం సహపంక్తి భోజనం చేసారు. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని కమిషనర్‌కు వినతి


కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్లు అరుణ, పవన్‌కుమార్

**ఎల్.బి.నగర్, అగస్టు 2 ప్రభాతవార్త:** డివిజన్లో పేరుకుపోయిన సమస్యలు పరిష్కరించే విధంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ విజ్ఞప్తి చేశారు. జిహెచ్‌ఎంసి కార్యాలయంలో బుధవారం కమీషనర్ డీ.రోనాల్డ్‌రోస్‌ని కలిసి నాగోల్ డివిజన్లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రాన్ని అందజేశారు. నాగోల్ డివిజన్‌లోని కాలనీలో ఉన్న సమస్యల గురించి కమిషనర్‌కు వివరించారు. సమస్యలను పరిష్కరిస్తూ వెంటనే పనులను చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. అందుకు స్పందించిన కమిషనర్ త్వరలోనే పనులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.

**రోడ్లను నిర్మించాలని కమిషనర్‌కు కార్పొరేటర్ పవన్‌కుమార్ వినతి...** కొత్తపేట డివిజన్లో రోడ్ల పరిస్థితి దయనీయంగా మారిందని కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ పవన్‌కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. జిహెచ్‌ఎంసి కమిషనర్ డీ.రోనాల్డ్‌రోస్‌ని బుధవారం కార్పొరేటర్ కలిసి డివిజన్లోని సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ 20సంవత్సరాల క్రితం నిర్మించిన రోడ్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయని, కొత్త రోడ్లు నిర్మించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణకు కృషి : ఇన్‌స్పెక్టర్


ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, డిఐ జయరామ్‌లను సన్మానిస్తున్న బిజెపి నాయకులు

**మలక్‌పేట, ఆగస్టు 2 ప్రభాతవార్త :** శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తామని మలక్‌పేట ఇన్‌స్పెక్టర్ జి.శ్రీనివాస్ పేర్కొన్నారు. మలక్‌పేట పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా పదవీబాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్‌కు డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన జయరాంలకు మూసారాంబాగ్ డివిజన్ బిజెపి నాయకులు బొక్క మధుసూదన్‌రెడ్డి, సందడి సురేందర్ంరెడడ్డి, గౌర దేవేందర్‌లు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలో నిరంతరం పోలీస్ పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఉన్న వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు.

## గాయత్రినగర్ ఫేజ్-2 నూతన కార్యవర్గ ఏర్పాటు


నూతనంగా ఎన్నికైన గాయత్రినగర్ ఫేజ్-2 కమిటీ సభ్యులు

**వనస్థలిపురం, ఆగస్టు 2 ప్రభాతవార్త :** బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని గాయత్రినగర్ ఫేజ్-2 నూతన కార్యవర్గం ఎన్నికైంది. కాలనీలో జరిగిన ఎన్నికలలో రమేష్‌కుమార్ ప్యానెల్ ఘన విజయం సాధించింది. అధ్యక్షుడిగా ఆవుల రమేష్‌కుమార్, ఉపాధ్యక్షుడిగా డి.వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా ఎం.చిన్నారెడ్డి, జాయింట్ సెక్రటరీగా డి.సాయిరెడ్డి, కోశాధికారిగా నరేంద్ర, ఇసి మెంబర్లుగా వి.ఎస్.ఎన్.మూర్తి, కె.గణేష్‌లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, అధికారుల సహకారంతో కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. తమ విజయానికి సహకరించిన కాలనీవాసులకు కృతజ్ఞతలు తెలిపారు.

## అగ్ని ప్రమాదాల నివారణకు చర్యలు : బేతి


అగ్ని ప్రమాదం జరిగిన భవనాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బేతి, కార్పొరేటర్ చేతన

**ఉప్పల్, ఆగస్టు 2 ప్రభాతవార్త :** బహుళ అంతస్తుల భవనాల్లో అగ్ని ప్రమాదాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్ కక్కిరేణి చేతన సూచించారు. ఈ మేరకు బుధవారం హబ్సిగూడలోని అన్‌లిమిటెడ్ వస్త్రషోరూమ్‌లో అగ్ని ప్రమాదం సంభవించిన భవనాన్ని వారు అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు జరుగకుండా భవన యజమానులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బహుళ అంతస్తులతో ఉండే వారు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. షార్ట్ సర్క్యూట్‌తో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న వాటిని తనిఖీ చేయాలని సూచించారు. అదే విధంగా మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ సైతం అగ్ని ప్రమాదం జరిగిన భవనాన్ని సందర్శించారు. జిహెచ్‌ఎంసి నిర్లక్ష్యంతోనే ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రభాకర్ ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు జనుంపల్లి వెంకటేశ్వరరెడ్డి, రవీందర్‌రెడ్డి, బిజెపి నేతలు సంజయ్‌పటేల్, బి.రఘుపతిగౌడ్, చెల్లోజు ఎల్లాచారి, ప్రవీణ్, రంగ రవి తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్లాపూర్‌మెట్ తహాశీల్దార్‌గా అశోక్‌రెడ్డి పదవీ బాధ్యతల స్వీకరణ

**అబ్దుల్లాపూర్‌మెట్, ఆగస్టు 2 ప్రభాతవార్త:** అబ్దుల్లాపూర్‌మెట్ మండల నూతన తహాశీల్దార్‌గా అశోక్‌రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం నుంచి బదిలీపై రంగారెడ్డి జిల్లాకు వచ్చారు. ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన అనితారెడ్డి హైదబాబాద్ జిల్లాకు బదిలీపై వెళ్లారు.

## పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి : ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి


స్కూల్ ఆవరణలో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే భేతి, చైర్మన్ కొమురయ్య

**నాచారం, ఆగస్టు 2 ప్రభాతవార్త :** పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి పేర్కొన్నారు. విద్యార్థులకు సామాజిక విలువలు, పర్యావరణంపై ఆసక్తి పెంచేందుకు నాచారం డీపీఎస్ ఆవరణలో విద్యార్థులచే మొక్కలు నాటించి వాటిపై అవగాహన కల్పించి హరితహారం ప్రాముఖ్యతపై వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సలేహ అఫ్రోస్, నాచారం ఇన్‌స్పెక్టర్ నందీశ్వర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పిల్లలకు బాల్యం నుంచే ప్రకృతి, చెట్ల ఉపయోగాలపై అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు. అనంతరం స్కూల్ చైర్మన్ మల్కా కొమురయ్య, సీఈఓ యశస్వీ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఇంటికి ఒక మొక్కను నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సునితారావుతో పాటు విధ్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ అంతరాయం వ్యాపారస్తుల పరేషాన్

### కాలిన టీవీలు, మోటర్లు - 3 రోజులుగా అంధకారం

**ఎల్.బి.నగర్, ఆగస్టు 2 ప్రభాతవార్త:** మూడు రోజులుగా విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో వ్యాపారస్తులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. విద్యుత్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. సరూర్‌నగర్ డివిజన్ డాక్టర్స్ కాలనీలో గత మూడు రోజులుగా విద్యుత్ అంతరాయం ఏర్పడింది. జూలై 31వ తేదీ నుంచి ఆగస్టు రెండవ తేదీ సాయంత్రం వరకు కూడా విద్యుత్ అంతరాయాన్ని నిలువరించలేకపోయారు. విజయవాడ జాతీయ రహదారి పక్కన విద్యుత్ అంతరాయం జరిగితే 3 రోజులుగా సంబంధిత శాఖ అధికారులు సమస్యను పరిష్కరించడంలో శ్రద్ధ వహించకపోవడం పట్ల వ్యాపారస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పలు గృహనివాసాలకు కూడా విద్యుత్ అంతరాయం తీవ్ర ఆటంకాన్ని కలిగించింది. విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో బోర్లు పనిచేయక నీటి సరఫరాకు కూడా అంతరాయం ఏర్పడిందని దీంతో మూడు రోజులుగా తీవ్ర అవస్థలు పడుతున్నామని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ అంతరాయం కారణంగా దుకాణాలు, నివాసాలలోని టీవీలు, మోటర్‌లు కాలిపోయాయి. అదేవిధంగా విద్యుత్ దీపాలు కూడా కాలిపోయాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా విద్య శాఖ అధికారులు సమస్యను పరిష్కరించి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన : ఐలయ్య


అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఐలయ్య, కమిషనర్ శ్రీకాంత్

**తుర్కయంజాల్, ఆగస్టు 2 ప్రభాతవార్త :** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి కమ్మగూడ 22వ వార్డు నవ భారత్ కాలనీలో రూ.18 లక్షలతో పార్క్ అభివృద్ధి పనులు, రూ.3లక్షలతో పోచమ్మ గుడి వద్దకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు కాంగ్రెస్ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కోశికే ఐలయ్య కమిషనర్ శ్రీకాంత్‌తో కలిసి శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 22వ వార్డు పరిధిలో ఎలాంటి సమస్యలున్న ఆయన దృష్టికి తీసుకువస్తే వెంటనే అధికారులతో మాట్లాడి అభివృద్ధికి జరిగేలా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్‌రెడ్డి, శ్రీశైలంయాదవ్, పర్వత్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి, విజయరాంరెడ్డి, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులకు రిజర్వేషన్ అమలు చేయడం అభినందనీయం : చైర్మన్ వాసుదేవరెడ్డి

**మలక్‌పేట, ఆగస్టు 2 ప్రభాతవార్త :** గృహలక్ష్మి పథకంలో వికలాంగులకు 5% రిజర్వేషన్ అమలు చేయడం అభినందనీయమని రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ ఛైర్మన్ డాక్టర్ కె.వాసుదేవరెడ్డి హర్షం వ్యక్తం చేసారు. మలక్‌పేట వికలాంగుల సంక్షేమశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సొంత ఇల్లు లేని నిరుపేదలకు స్వంత స్థలం ఉన్న వారికి ఇల్లు నిర్మించుకోవడానికి ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకంలో భాగంగా రూ. 3లక్షల సహాయంలో వికలాంగులకు 5% రిజర్వేషన్ కల్పించాలని చేసిన విజ్ఞప్తి మేరకు సిఎం కెసిఆర్ సానుకూలంగా స్పందించి జిఓ జారీ చేయడంపట్ల వికలాంగుల సమాజం రుణపడి ఉంటుందన్నారు. దీంతో 20 వేల మంది వికలాంగులకు లబ్ది చేకూరుతుందని వివరించారు. ఈ జిఓ ప్రకారం లబ్దిదారుల ఎంపికలో వికలాంగులకు 5% కేటాయిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సహకారం అందించిన మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

## దృష్టి సారించండి ఉప కమిషనర్ గారు...

### పాత నివాసంపై అదనపు అంతస్తుల నిర్మాణం
### ఫిర్యాదు చేసినా పట్టించుకోని టౌన్‌ప్లానింగ్ అధికారులు
### ఓ పార్టీకి చెందిన నాయకుడి అండతోనే అక్రమ నిర్మాణం


పాత ఇంటిపై భవనం నిర్మిస్తున్న దృశ్యం

**ఎల్.బి.నగర్, అగస్టు 2 ప్రభాత వార్త:** పాత నివాసంపై నిబంధనల విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. అక్రమ నిర్మాణానికి సంబంధించి సరూర్‌నగర్ టౌన్‌ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేసిన ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని స్థానికులు అధికారుల తీరుపట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చైతన్యపురిలోని 30 సంవత్సరాల క్రితం నాటి ఓ పురాతన నివాసంపై మరో మూడు అంతస్తుల నిర్మాణాన్ని చేపడుతున్నారు. రోడ్డు పక్కనే ఉన్న పాత నివాసంపై యదేచ్ఛగా అక్రమ నిర్మాణం చేపడుతుంటే చేతివాటానికి అలవాటు పడ్డ టౌన్ ప్లానింగ్ అధికారులు చూసిచూడనట్లు వదిలేస్తున్నారు. భవిష్యత్తులో ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఓ పార్టీకి చెందిననాయకుడి ప్రోత్బలంతోనే అక్రమ నిర్మాణం జరుగుతుందని స్థానికులు తెలిపారు. ఎన్ని ఫిర్యాదులు చేసిన స్థానిక టిపిఎస్ నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నాడని ఈ విషయమై ఉన్నతాధికారులు విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. సరూర్‌నగర్ నూతన ఉప కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన అరుణకుమారి పాత నివాసంపై చేపడుతున్న అక్రమ నిర్మాణానికి సంబంధించి దృష్టి సారించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. టౌన్‌ప్లానింగ్ అధికారులు, సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరించడం వల్లే అక్రమ నిర్మాణాల జోరు కొనసాగుతోందని ఉపకమిషనర్ ప్రత్యేక శ్రద్ధ వహించి అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలని పలువురు కోరుతున్నారు.

## హోమియోపతి వైద్య విద్యార్థులు నిర్వహిస్తున్న ధర్నాకు బిజెపి నాయకుల మద్దతు



హోమియోపతి వైద్య విద్యార్థుల ధర్నాకు మద్దతు పలుకుతున్న మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్, కార్పొరేటర్ శ్రీవాణి, చేతన తదితరులు

**రామంతాపూర్, ఆగస్టు 2 ప్రభాతవార్త :** రామంతాపూర్ హోమియోపతి కళాశాలలో హౌజ్ సర్జన్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన ధర్నాకు బిజెపి నేతలు మద్దతు పలికారు. బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, కార్పొరేటర్లు బండారు శ్రీవాణి, కక్కిరేణి చేతన ధర్నాకు మద్దతు ప్రకటించి ఆందోళనలో పాల్గొన్నారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ హోమియోపతి కళాశాలలో చదువుకుంటున్న హౌజ్ సర్జన్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేకుంటే బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామన్నారు. ప్రభుత్వం మొద్దు నిద్ర పోతుందని, విద్యార్థుల సమస్యలు పట్టించుకోవడం లేదన్నారు. వచ్చే అసెంబ్లీ సమావేశంలో దీనిపై చర్చించాలని, వెంటనే సమస్య పరిష్కరించాలని సూచించారు. పలువురు హౌజ్ సర్జన్లు మాట్లాడుతూ 2014 జివో ప్రకారం స్టైఫండ్ పెంచాలని, గత ఏడు నెలల నుంచి స్టైఫండ్ ఇవ్వడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు హౌజ్ సర్జన్లు పాల్గొన్నారు.

## దావూద్‌ఖాన్‌గూడ మిగులు భూమి దళిత కుటుంబాలకే పంపిణీ చేయాలి : బిజెపి



సమావేశంలో మాట్లాడుతున్న చెరుకుపల్లి వెంకట్‌రెడ్డి

**సరూర్‌నగర్, ఆగస్టు 2 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ దావూద్‌ఖాన్‌గూడ సర్వే నెంబర్ 2లోని మిగులు భూమి న్యాయంగా స్థానిక దళిత కుటుంబాలకే పంపిణీ చేయాలని కార్పొరేషన్ బిజెపి అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం నాదర్‌గుల్‌లోని మహేశ్వరం నియోజకవర్గ బిజెపికార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమాశంలో ఆయన మాట్లాడుతూ కొన్ని దశాబ్దాల పాటు దావూద్‌ఖాన్‌గూడ భూములను సాగు చేసిన దళిత కుటుంబాలకు నేడు దగా జరుగుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. దళిత నాయకులు స్థానిక దళితులనే మోసం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. బాధితులైన దళిత కుటుంబాలకు బిజెపి పార్టీ అండగా ఉంటుందని చెరుకుపల్లి స్పష్టం చేశారు. బడంగ్‌పేట్ దావూద్‌ఖాన్‌గూడ సరేవ్ నెంబర్ 2లోని భూములవిషయంలో జరిగిన అక్రమాల వివరాలన్నీ తమ వద్ద ఉన్నాయని వెల్లడించారు. అనివార్యం అయితే కరపత్రాలు ముద్రించి ఇంటింటికి పంపిణీ చేస్తామని ఆయన హెచ్చరించారు. దళితులకు న్యాయం జరిగే వరకు బిజెపి పోరాటం ఆగదని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఫ్లోర్ లీడర్ తోట శ్రీధర్‌రెడ్డి, కార్పొరేటర్ గూడెపు ఇంద్రసేన, నిమ్మల శ్రీకాంత్‌గౌడ్, రాళ్ళగూడెం రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**దావూద్ ఖాన్‌గూడలో దళితుల వంటా వార్పు...** కాగా బడంగ్‌పేట్ దావూద్‌ఖాన్‌గూడలో మిగులు భూముల కోసం ఆందోళన చేస్తున్న దళిత కుటుంబాలు బుధవారం వంటా వార్పు చేసి నిరసన వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా తమకు న్యాయం జరిపించాలని వారు మంత్రి సబితారెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో చిత్రం శ్రీనివాస్, గుడ్ల మహేందర్, కర్రె లక్ష్మి, యాదయ్య, లక్ష్ము, కలమ్మ, అంజమ్మ, అండాలు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికి డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలి : సంరెడ్డి సురేందర్‌రెడ్డి


నిరసన వ్యక్తం చేస్తున్న సురేందర్‌రెడ్డి తదితరులు

**సైదాబాద్, ఆగస్టు 2 ప్రభాతవార్త:** అర్హులందరికి వెంటనే డబుల్ బెడ్ రూం ఇండ్లను కేటాయించాలని భాగ్యనగర్ జిల్లా బిజెపి అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డి అన్నారు. అర్హులందరికి డబుల్‌బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బిజెపి అధ్వర్యంలో సైదాబాద్ మండల రెవిన్యూ కార్యాలయం వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో ఘోరంగా విఫలమైందన్నారు. ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన బిఆర్ఎస్ నాయకులు తమ పదవులను కాపాడుకోవడంలో నిమగ్నమై పోయారని విమర్శించారు. పేదల ఇండ్ల నిర్మాణంకోసం కేంద్రప్రభుత్వం అందజేస్తున్న నిధులను రాష్ట్ర ప్రభుత్వం పక్కదారి పట్టిస్తుందని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నగర మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్ చందర్జీ, మాజీ కార్పొరేటర్ కూసూరు సహదేవ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ విజయం ఖాయం : రఘుమారెడ్డి



మంత్రి కెటిఆర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న నల్ల రఘుమారెడ్డి

**సైదాబాద్, ఆగస్టు 2 ప్రభాతవార్త:** రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో మరోసారి బిఆర్ఎస్ భారీ మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని చంపాపేట డివిజన్ బిఆర్ఎస్ నాయకులు నల్ల రఘుమారెడ్డి అన్నారు. జిఓ 118 కన్వీయన్స్ డీడ్‌ల పంపిణీకి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి కెటిఆర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం రఘుమారెడ్డి మాట్లాడుతూ పేదలకష్టాల గురించి తెలిసిన నాయకుడు కెటిఆర్ అని అన్నారు. తెలంగాణా అన్ని రంగాల్లో దేశంలోనే అగ్ర స్థానంలో ఉందన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం అభివృద్ధి కోసం ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అహర్నిషలు కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో చంపాపేట డివిజన్ మహిళా అధ్యక్షురాలు శాగ రోజారెడ్డి, నాయకులు శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## అస్థవ్యస్థ బాక్స్ డ్రెయిన్ నిర్మాణంతో ప్రజాధనం వృధా: సామ రంగారెడ్డి

**సైదాబాద్, ఆగస్టు 2 ప్రభాతవార్త:** ఇంటింటికి బిజెపి కార్యక్రమంలో భాగంగా లింగోజిగూడ డివిజన్‌లోని అల్తాఫ్‌నగర్, అధికారినగర్, ధర్మపురి కాలనీలలో రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షుడు సామ రంగారెడ్డి పాదయాత్ర నిర్వహిస్తూ స్థానిక సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవేర్ గ్లోబల్ ఆసుపత్రి నుంచి అల్తాఫ్‌నగర్ వరకు బాక్స్‌డ్రెయిన్‌ను నిర్మించే ముందు గ్రావిటి లెవల్స్ సరిచేయకుండా నిర్మాణం చేపట్టడం వల్ల అతుకులతో నాలా నిరుపయోగంగా మారిందన్నారు. దీని వల్ల ప్రజా ధనం వృధా అయిందన్నారు. వరదనీటి కాలువల్లోకి ఇండ్ల నుంచి వచ్చే డ్రెయినేజిలు కలపడంవల్ల మురుగునీరు చెరువులోకి చేరుతుందన్నారు. ఎస్ఎన్‌డిపి, జిహెచ్ఎంసి మధ్య సమన్వయం లోపం వల్ల డ్రైనేజి నిర్మాణ పనులు అస్తవ్యస్థంగా తయారవుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో విజయ్ భాస్కర్, రాకేష్ యాదవ్, కృష్ణంరాజు, కిరణ్‌కుమార్, కృష్ణారెడ్డి, ప్రవీణ్‌గౌడ్, పవన్‌కుమార్, ప్రవీణ్‌రెడ్డి, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ తహసీల్దార్‌గా కృష్ణారెడ్డి నియామకం

**ఉప్పల్, ఆగస్టు 2 ప్రభాతవార్త :** ఉప్పల్ మండల తహసీల్దార్ ఎం.కృష్ణారెడ్డి నియమితులైయ్యారు. ఈ మేరకు బుధవారం ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఇక్కడ తహసీల్దార్‌గా పని చేస్తున్న కె.గౌతమ్‌కుమార్ రంగారెడ్డి జిల్లాకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో నల్లగొండ జిల్లాకు చెందిన ఎం.కృష్ణారెడ్డిని నియమించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ మండల పరిధిలోని ప్రజల సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవడం లేదన్నారు. ప్రజలు తమ సమస్యలు నేరుగా కలిసి ఫిర్యాదు చేయాలని కోరారు.

## సిఎం సహాయనిధి పేదలకు వరం : గీత


లబ్దిదారులకు చెక్కులు అందజేస్తున్న కార్పొరేటర్ గీత ప్రవీణ్ తదితరులు

**ఉప్పల్, ఆగస్టు 2 ప్రభాతవార్త :** సిఎం సహాయనిధి నిరుపేదలకు ఒక వరంలాంటిదని చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ పేర్కొన్నారు. ఈ మేరకు డివిజన్‌కు చెందిన జి.భార్గవ్‌రామ్ అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులకు సిఎం సహాయనిధి ద్వారా చేయూత అందించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ చిన్న వయస్సులో కొడుకును కోల్పోయిన తల్లిదండ్రులకు చేయూత అందిస్తున్నామన్నారు. పేదలకు తమ సహకారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఏదుల కొండల్‌రెడ్డి, కార్యదర్శి కొక్కొండ జగన్, నారాయణరెడ్డి, బింగి శ్రీనివాస్, రామానుజం, బాలు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## గుంతల రోడ్లకు మరమ్మతులు : శ్రీవాణి

**రామంతాపూర్, ఆగస్టు 2 ప్రభాతవార్త :** రామంతాపూర్ డివిజన్‌లోని గుంతల రోడ్లకు తక్షణమే మరమ్మతులు చేయిస్తున్నట్లు కార్పొరేటర్ బండారు శ్రీవాణి పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం రామంతాపూర్ ఇందిరానగర్‌లో రోడ్డు ప్యాచ్‌వర్క్ పనులను ఆమె పరిశీలించారు. అనంతరం శ్రీవాణి మాట్లాడుతూ వర్షాకాలంలో చాలా చోట్ల రోడ్లు గుంతలు పడి స్థానికులు ఇబ్బంది పడుతున్నారని, సమస్య పరిష్కారానికి తక్షణమే రోడ్డు ప్యాచ్ వర్క్ చేయిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో వర్క్ ఇన్‌స్పెక్టర్ మహేందర్, స్థానిక నేతలు సంపత్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికల్లో ఎంసిపిఐయుకి ప్రజాతంత్ర మహిళా సమాఖ్య మద్దతు: సుజాత

**సరూర్‌నగర్, ఆగస్టు 2 ప్రభాతవార్త:** వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మహేశ్వరం నియోజకవర్గం నుండి పోటీ చేసే ఎంసిపిఐ-యు పార్టీకి అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య మద్దతునిస్తుందని సమాఖ్య రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సుజాత వెల్లడించారు. బుధవారం బాలాపూర్ మండలం కుర్మల్‌గూడలో ఎఐఎఫ్‌డిడబ్ల్యు జిల్లా సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఎంసిపిఐ-యు తరపున ఎన్నికల్లో పోటీ చేసే జిల్లా కార్యదర్శి, 35 సంవత్సరాలుగా పార్టీకి సేవలందిస్తున్న కామ్రేడ్ బొద్రమోని పురుషోత్తంను గెలిపించడానికి అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య కృషిచేస్తుందని, అన్ని మండలాల్లో మహిళా సమాఖ్య బూత్, గ్రామ కమిటీలను ఏర్పాటు చేయాలని తీర్మాణించారు. వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్, బిజెపి పార్టీలను ఓడించే లక్ష్యంతో సమాఖ్య పని చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్వరూప, జగదాంబతో పాటు పలువురు పాల్గొన్నారు.

## అంగన్‌వాడి పిల్లలకు పౌష్టికాహారం : చేతన

**ఉప్పల్, ఆగస్టు 2 ప్రభాతవార్త :** హబ్సిగూడ డివిజన్ నవరంగ్‌గూడలోని అంగన్‌వాడి కేంద్రాన్ని బుధవారం కార్పొరేటర్ కక్కిరేణి చేతన సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆగస్టు 1 నుంచి 8వ తేది వరకు తల్లి పాల వారోత్సవాలు నిర్వహిస్తున్నారన్నారు. నవజాతి శిశువులకు పౌష్టికాహారం అందిస్తే రోగ నిరోధకశక్తి కలిగించే ఔషధ ప్రయోజనాలు ఉంటాయని, గర్భిణీ స్త్రీలు, పిల్లలకు పాలు, గుడ్లు అందజేస్తున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిడిఓ స్వాతి, ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకటరమణ, నాయకులు వెంకన్నగౌడ్, హనుమంతరావు, ఎల్లా చారి, శివగౌడ్, పలువురు అంగన్‌వాడి ఉద్యోగులు పాల్గొన్నారు.

## మహేశ్వరం కాంగ్రెస్ ఆశావహుల్లో నేనూ ఉన్నా: టిపిసిసి ప్రోటోకాల్ సెక్రటరీ బంగారు బాబు

**సరూర్‌నగర్, ఆగస్టు 2 ప్రభాతవార్త:** మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేయాలని భావిస్తున్న ఆశావహుల్లో తానూ ఉన్నానని టిపిసిసి ప్రోటోకాల్ సెక్రటరీ, నాదర్‌గుల్ భాగ్యనగర్ సొసైటీ వైస్ ఛైర్మన్ బంగారు బాబు స్పష్టం చేశారు. నియోజకవర్గం నుండి టిక్కెట్ ఆశిస్తున్న వారిలో తాను లేనన్నట్లుగా జరిగిన ప్రచారాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. 35 సంవత్సరాలకు పైగా పార్టీలోనే ఉంటున్న తాను కాంగ్రెస్ టిక్కెట్‌ను ఆశిస్తున్నాననీ ఈ విషయాన్ని పార్టీ పెద్దలకు తెలియజేశానని ఆయన పేర్కొన్నారు.